సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
శనివారం 30 ఆగస్టు 2025


**ఫలించిన చంద్రబాబు కృషి**

# 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి కృష్ణమ్మ

**19 నియోజకవర్గాలను తాకుతూ..10 రిజర్వాయర్లను నింపుతూ శ్రీశైలం నుంచి నదీ జలాలు**

**రాయలసీమను కోనసీమ చేసేలా రికార్డు టైంలో హంద్రీనీవా విస్తరణ పనులు**

**శనివారం కుప్పం నియోజకవర్గంలో కృష్ణమ్మకు జల హారతి ఇవ్వనున్న సిఎం చంద్రబాబు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నాడు ఎన్టీఆర్ వివిధ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే...ఆయన కలను చంద్రబాబు సాకారం చేస్తున్నారు. సీమ పల్లెల్లోకి నీళ్ల పారించారు. సీమకు పూర్తి స్థాయిలో కృష్ణా జలాలు అనేవి ఇన్నే ళ్లూ కలకానీ ఇప్పుడు అదినిజం. ఈ కలను చంద్రబాబు నిజం చేశారు. రాయలసీమ కు నీళ్లు ఇవ్వాలనేది మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ సంకల్పం. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని ముందుకు తీసుకువెళ్లి ఆ కలను నిజం చేసింది చంద్రబాబు నాయుడు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఈ క్రమంలో హంద్రీ నీవాకు ఉమ్మడిరాష్ట్రంలో 1999 జులై9 చంద్రబాబు శంకు స్థాపన చేశారు. ఈరోజు బీడు భూముల్లో నీళ్లు పారేలా చేశారు. ఇదంతా రాత్రికి రాత్రి ఇది జరగలేదు. 2014 నుంచి నేటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల నేడు హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు భూములకు చేరాయి. హెచ్ఎన్ఎస్ఎస్‌కు నాడు



మిగతా 8లో

# తిరుపతిలో ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ సమావేశం- 2025వ. సంవత్సరమునకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున శుక్రవారం తిరుపతిలో నిర్వహించడమైనదని ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ సమావేశంలో దక్షిణ భారత రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక,తెలంగాణ కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్, లక్షద్వీప్, పుదుచ్చేరిలకు సంబంధించిన పోలీసు అధికారులు ప్రత్యేక కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన పోలీసు అధికారులు ఇతర ఉన్నత అధికారులు ఈ సమన్వయ కమిటీ సమావేశానికి హాజరైనారు. 2015 సంవత్సరమున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన భారతదేశ డీజీపీల సమావేశంలో సూచించబడినట్లు భారతదేశంలో గల ఐదు ప్రాంతాలలో పోలీసు సమన్వయ కమిటీ సమావేశాలు ప్రతి సంవత్సరం జరగాలని సూచించడమైనది. అందులో భాగంగా 2025వ సంవత్సరంనకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో



మిగతా 8లో










## తీరంలో విగ్రహాల నిమజ్జనానికి క్రేన్ ఏర్పాటు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం తూపిలి పాలెం వద్ద సముద్ర తీరం లో వినాయక బొమ్మలు నిమజ్జనానికి క్రేన్‌ను ఉపయోగించు కోవాలని వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు భక్తులకు విజ్ఞప్తి చేశారు. తూపిలిపాలెంలో శుక్రవారం ఎస్సై నాగబాబు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం సముద్రం ఒడ్డున భారీ క్రేన్‌ను ఏర్పాటు చేసి ఉన్నామన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా భారీ క్రేన్ ఎంతో ఉపయోగకరమని ఎస్సై నాగబాబు తెలిపారు. తూపిలి పాలెం గ్రామంలోని శుక్రవారం బంగాళాఖాత సముద్రంలోకి రెండవ రోజుకి దాదాపు మూడువందల విగ్రహాలు నిమజ్జనం జరిగినట్లు ఎస్సై నాగబాబు తెలిపారు. సముద్రం నుండి రెండు కిలోమీటర్లు వరకు విగ్రహాలు ఆగి ఉండడంతో రహదారి ట్రాఫిక్ అంతరాయం వల్ల భక్తులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని భక్తులు తెలిపారు, రాబోవు రోజుల్లో సముద్రం వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరించాలని భక్తులు ప్రభుత్వాన్ని కోరారు.



## పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ఒంటిపై పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని పంచాయితీ కేంద్రం పెద్దఎల్లకుంట్లకు చెందిన నాగమణి 40 గత కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా చికిత్స చేయించుకుంటుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామానికి సమీపంలోని చెన్నరాజస్వామి ఆలయం వద్ద పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. అపస్మానిక పరిస్థితుల్లో పడి ఉన్న ఆమెను స్థానికులు మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యపరిస్థితి విషమించడంతో వైద్యులు తిరుపతిరుయాకు సిఫారసు చేశారు.



## మాజీమంత్రి కాకాణిని కలిసిన వైకాపా నాయకులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని శుక్రవారం కోట, వాకాడు మండలాలకు చెందిన వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎంపీపీ , వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడవలూరు దామోదర్‌రెడ్డి, కోట మండలంకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు వెంకట రమణారెడ్డిలు మర్యాదపూరకంగా కలిసి ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. దామోదర్ రెడ్డి మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డితో పలు విషయాలపై చర్చించుకున్నారు. తాజా పరిస్థితులు, రాజకీయాలు గుర్చి పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు ఉన్నారు.



## నూతన కమిటీ సభ్యులకు ప్రిన్సిపాల్ అభినందన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఏపీజీపిటిఎస్ రాష్ట్ర నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ శరత్ రాఘవేంద్ర, విశ్వనాథ్ గుప్తా, యశోద అంజమ్మకు ఎస్వి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై ద్వారకానాథ్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో ప్రెసిడెంట్ యం.డి.పాషా, సీనియర్ పి.దామోదర్, పీఎం అనిల్, టి.మహబూబ్ బాషా, పాపయ్య, పి.నరేష్ ఉన్నారు.



## ఆధ్యాత్మిక క్రమశిక్షణ సమాజానికి అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక భావనతో కూడిన జీవన విధానం సమాజ శ్రేయస్సు మార్గదర్శకమని, ఆ దశగా మహిళలు ముందుకు సాగాలని యూనియన్ బ్యాంకు డీజీఎం శర్మ అన్నారు. రాస్ ప్రధానకార్యాలయంలో శుక్రవారం సామూహిక లక్ష్మీపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ డి.జి.ఎంశర్మ విచ్చేసి రాస్ కార్యక్రమాలుకు ప్రత్యేకత ఉంటుందన్నారు. రాస్ ప్రధానకార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పి4 కార్యక్రమాలను గత 30 ఏళ్లగా రాస్ నిర్వహిస్తుందని, పేదబడుగు అనగారిన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా చేపడుతున్నదని తెలియజేశారు. అమ్మవారి కీర్తనలు ఆలపించి తీర్థప్రసాదాలను పసుపుకుంకుమ సౌభాగ్యం 250మందికి అందజేశారు. ఇందులో రాస్ సంయుక్త కార్యదర్శి మమతా, యూనియన్‌బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, గిరిధర్, రాస్ అధికారులు డైరెక్టర్ నాగరాజు, బాలాజీ రెడ్డి, రవి, వెంకటేష్, వాణి, భార్గవి, వనజ పాల్గొన్నారు.



## పరిశుభ్రతను పాటిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ప్రజలందరూ జీవించాలని జెడ్పి సీఈఓ రవికుమార్‌నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు శుక్రవారం కొత్తకోటలో పంచాయతీ కార్మికుల చేత గ్రామంలోని చెత్తసేకరణ పనులు వారి వద్ద చేపించి రోడ్లను శుభ్రపరిచినారు చెత్తలను శుభ్రం చేయించి వాటిని తోపుడు పండ్ల ద్వారా జనావాసాలకు దూరంగా వెళ్లే డంపింగ్ యార్డ్‌లో వేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీఓ సుధాకర్ పంచాయతీ కార్యదర్శి జరీనాతాజ్ దీపు నితిన్ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న బాధితులకు అండగా నిలిచారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చిత్తూరు నియోజకవర్గ పరిధిలో 25 మంది లబ్ధిదారులకు రికార్డు స్థాయిలో రూ.37.28 లక్షలను పంపిణీ చేశారు. శుక్రవారం వారం సాయంత్రం చిత్తూరు బీవీ రెడ్డి కాలనీలోని ఎమ్మెల్యే వారి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిత్తూరు అర్బన్ 12 మంది, రూరల్ 8 మంది, గుడిపాల మండలానికి చెందిన 5గురికి చెక్కులను అందించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకి, సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, శంకర్, మోహన్ రాజ్, మంజూష్, శివ, శ్యామ్, మేసక్, ప్రతిభ, నాగలక్ష్మి, రవి నాయుడు, ఉదయ్, గోపాల్ పాల్గొన్నారు.



## జాతీయక్రీడా, తెలుగుభాషాదినోత్సవ వేడుకలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక పరమహంస యోగానంద విద్యాలయంలో తెలుగుభాషా దినోత్సవాన్ని క్రీడా దినోత్సవాన్ని ఎంతో అద్భుతంగా, నిర్వహించారు. తెలుగుభాషా ఉపాధ్యాయులు తెలుగుభాష ఎంత గొప్పదో విద్యార్థులకు చక్కగా తెలియజేశి గిడుగు వారి పుట్టినరోజును ఎందుకు తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటారో తెలియజేశారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తెలుగులో గొప్ప కవులు, రాజుల వేషధారణలో వచ్చి వారి గొప్పతనాన్ని వివరించి అందర్నీ తిలకించారు అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు ఆదినారాయణ క్రీడల యొక్క గొప్పతనాన్ని, క్రీడా దినోత్సవం యొక్క ప్రత్యేకతను ధ్యాన్చంద్ గురించి పిల్లలకు తెలియజేశారు. ఇందులో భాగంగా విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పార్థివులు ఈ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ క్రీడలు ఆడటంతో పాటు అందులో గొప్ప నైపుణ్యాలను నేర్చుకోవాలని ఉపదేశించారు. తర్వాత తెలుగు భాషా దినోత్సవం గురించి ఇలా తెలియజేస్తూ– మాతృభాష అనేది మన కళ్ళ లాంటివి ఇతర భాషలు కంటికి ధరించే అద్దాలు లాంటిది అని తెలుగు భాష గొప్పతనాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ప్రతాప్ విశ్వనాథ్, సంతోష్ ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## క్యాన్సర్ బాధితుడికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆర్థిక సాయం అందించారు. నగరంలోని 5వ వార్డు చంగల్రాయమిట్టకు చెందిన కె.రత్నం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి శుక్రవారం వారికి రూ.20వేలు సాయం అందించారు. ధైర్యంగా ఉండాలని, తగిన వైద్య చికిత్సలు తీసుకోవాలని సూచించారు.





## మంత్రిని కలిసిన టీడీపీ నేతలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును టిడిపి కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్, మాజీ ఎంపిటిసి ఉమాపతిలు మర్యాదపూర్వకంగా కలిశారు. కుప్పం పట్టణంలోని బీసీఎన్ రిసార్ట్‌లో టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు. శనివారం కుప్పంలో హంద్రీనీవా జలాలకు జలహారతితో పాటు బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారు.

## గిడుగు రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు భాషోద్యమానికి గిడుగు రామ్మూర్తి సేవలు చిరస్మరణీయమని సాహితీవేత్త డాక్టర్.వి.పోతన అన్నారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, తెలుగు విభాగం, భాషాఉద్యమ సమితి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ప్రిన్సిపల్ డా టి.నారాయణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమనికి ప్రముఖ తెలుగు సాహితీవేత్త డాక్టర్.వి.పోతన హాజరై మధురమైన తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థినులు తెలుసుకోవాలన్నారు. జానపద సాహిత్యం తెలుగు భాషకు తొలి ఆభరణం అన్నారు. ప్రబంధాలు భాషలోని సంగీత స్వరాలన్నారు. వేమన పద్యాలు, సుమతీ శతకాలలో నీతిని విద్యార్థినులు గ్రహించాలన్నారు. ప్రిన్సిపల్ నారాయణమ్మ మాట్లాడుతూ తల్లిని పూజించే విధంగా మన తల్లి భాష అయిన తెలుగును అభిమానించాలని, తెలుగు భాష మాధుర్యం, సౌందర్యం, పద సంపద విశ్వవ్యాప్తం కావాలని పిలుపునిచ్చారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్. కృష్ణవేణి మాట్లాడుతూ తెలుగు భాషలోని మిత్ర లాభం, మిత్రభేదం వంటి నీతి కథలు మనల్ని చేయి పట్టి జీవితంలో మంచి వైపు నడిపిస్తాయన్నారు. పద్యాలు, పాటలలోని సాహిత్యం గొప్పతనాన్ని ఆస్వాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భద్రమణి, ఉమారాణి, విద్యుల్లత, ఉమాదేవి, సునీత, జ్యోతి, వసుధ, శిరీష, కస్తూరి, అన్నమ్మ, జ్ఞాన ప్రసూన, యామిని, లక్ష్మీ సంధ్య, సుధాకర్ విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాలలో నేత సంచుల పంపిణీ

**కోట, మేజర్‌న్యూస్:** నెల్లూరుపల్లి కొత్తపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి శ్రీసీతా రామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గుడ్డ సంచులుపంపిణీ చేశారు. వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామం పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీసీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కే.గిరిధర్ బాబు, విశ్రాంత ఉపాధ్యాయులు పీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం దాతలు ఇటువంటి కార్యక్రమాలు చేయడం ముదావహమన్నారు. సంస్థ ప్రతినిధులు దీవి అనంతబాబు, కోన సాయిబాబాస్వామి విద్యార్థులకు నేత సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరమేశ్వరి, ఎస్.కె కరిముల్లా, షౌకత్ అలీ,రాంబాబు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత మహిళకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు గాంధీనగర్ దండోర కాలనీకి చెందిన తాళ్లపాక భావనకు ఎమ్మెల్యే డాక్టర్ పాశింసునీల్‌కుమార్ ఆర్థిక సాయం చేశారు. శుక్రవారం ఉదయం తెలుగుదేశం నాయ కులు, తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఏసుపాకు పెంచలయ్య, గూడూరు డివిజన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులురావూరు సురేంద్ర, తెలుగు దేశం పార్టీ నాయకులు అంకిరెడ్డి రమేష్‌రెడ్డి, సిందే వెంకయ్య ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లగా తన సొంత నిధులు రూ.25వేలు ఆ కుటుంబానికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఇవ్వటం జరిగింది. ఈ డబ్బులను స్థానిక నాయకుల చేతుల మీదుగా సిద్ధార్థ హాస్పటల్లో ఉన్నటువంటి భావన అనే అమ్మాయిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని వాళ్ళ అక్క భవానీకి అందించారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** మానవతా స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో మానవత సేవా సంస్థ రోగులకు పండ్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. శుక్రవారం సంస్థ చైర్మన్ బుస్సారెడ్డి దశరథ రామిరెడ్డి అధ్యక్షతన అధ్యక్షులు ఎన్.బాలకృష్ణంరాజు సారథ్యంలో బాలింత లు, డయాలసిస్ పేషెంట్లకు ఇతర ఇన్ పేషెంట్లకు బ్రెడ్, బిస్కెట్లు, ఓఆర్ఎస్ఎల్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ సూపరిన్టెంట్ షరీన, కార్యదర్శి రమణారెడ్డి ఉపాధ్యక్షులు తిరుమూరు సురేష్ రెడ్డి మాజీ అధ్యక్షులు కలికి జనార్ధన రెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు వి వెంకటేశ్వర్ రెడ్డి మానవతా సభ్యులు నిరంజన్ రెడ్డి సుబ్బరామిరెడ్డి చంద్ర, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లాం బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాంలోని వళ్ళీ దేవసేనా సమేత స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 2వ తేదీ నుండి భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేసి బ్రహ్మోత్సవాలు హాజరు కావాలని కోరామన్నారు. ఆయనతో పాటు తెదేపా మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు, చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య యాదవ్, నాయకులు కామిరెడ్డి సునీల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి ఉన్నారు.



## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగుభాష దినోత్సవంతో పాటు క్రీడాదినోత్సవం జరుపుకున్నారు. మండల కేంద్రమైన చౌడేపల్లి చారాల తదితర గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో గిడుగు రామ్మూర్తి ధ్యాన్చంద్‌ల జీవిత చరిత్రను వివరించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థుల ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. చౌడేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజురెడ్డి, చేరాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని తహసిల్దార్ పార్వతి హెచ్చరించారు. మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించు కున్న స్థలంలో తహసిల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో జీవనజ్యోతి హెచ్చరిక బోర్డును ఏర్పా టు చేశారు. ప్రభుత్వ వంకపోరం బోకు వంటి భూములు జోలికి వెళ్లరాదన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## ఇది కాలువ కాదు.. వెంకటరెడ్డిపాలెం ప్రధాన రహదారి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలోని వెంకటరెడ్డి పాలెం గ్రామంలో ప్రధాన రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉంది. పేరుకు మాత్రం మండలంలో అతి పెద్ద పంచాయతీ చినుకు పడితే చిత్తడే అనే విధంగా రహదారులు దర్శనమిస్తున్నాయి. పంచాయితీ అధికారు లకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవేదన చెందదుతున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనైనా ఎమ్మెల్యే దృష్టి సారించి సీసీరోడ్డు వేయించాలని గ్రామస్థులు కోరుతు న్నారు. అధికారుల దృష్టికి పదేపదే సమస్య గురించి ప్రస్థావించిన పరిస్కారం సూన్యం. సమావేశంలో చెప్పడం తప్ప పంచాయతీల వైపు కన్నెత్తి చూడడంలేదని స్థానికులు వాపోతున్నారు. వాకాడు సమీపం లో ఉన్న గ్రామంలో పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో ఉండే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రజా ప్రతినిధులు పర్యటనలు ఉందంటే రేయంబవులు పనులు చేసి సిద్ధం చేసే అధికారులు ప్రజల కష్టాలు పట్ల నిర్లక్ష్యం ఏంటని ప్రశ్నిస్తున్నా రు. వర్షాకాలం ఇంకా మొదలు కాలేదు కొద్దిపాటి వర్షానికి రోడ్లు ఇలా కాలువలా దర్శనం ఇవ్వడంతో ద్విచక్ర వాహనదారులు, రోడ్డుమీద నడిచేవారు ఔరా ఇదేనా రోడ్డు అని హేళనగా మాట్లాడు తున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర అసౌకర్యా నికి గురవుతున్నారు. కొందరు పిల్లలు అయితే పాఠశాలలో కూడా వెళ్లడం లేదు.. ఇకనైనా అధికారులు వెంకటరెడ్డి పాలెం గ్రామంలో రోడ్లు పరిస్థితి పర్యవేక్షించాలని సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి నిర్మించాలని, హరిజనవాడలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవం

**కోట, మేజర్‌న్యూస్:** హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి



సందర్భంగా, ఎన్.బి.కే.ఆర్ ఐ.ఎస్.టి. (ఇంజనీరింగ్ కళాశాల)లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి, భారత హాకీకి, దేశానికి మేజర్ ధ్యాన్‌చంద్ చేసిన కృషిని ఆయన స్ఫూర్తిదాయకమైన జీవిత కథను విద్యార్థులతో పంచుకున్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ జ్ఞాపకార్థంగా ఆగస్టు 29వ తేదిన జాతీయ క్రీడాదినోత్సవం జరుపుకుంటామని చెప్పారు. విద్యార్థులమొత్తం వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో క్రీడలు, శారీరక విద్య యొక్క ప్రాముఖ్యతను ఆయన ఈ సమావేశంలో గుర్తు చేశారు. క్రీడా రంగంలో ప్రముఖ వ్యక్తుల మరపురాని సహకారాన్ని గుర్తించారు. ఆయన క్రమశిక్షణ, అంకితభావం నుండి ప్రేరణ పొందేలా విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడారు. కేంద్ర సర్కార్ వారి ఆదేశాల మేరకు 3 రోజుల పాటు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించాలి. ఫిజికల్ఎడ్యుకేషన్ విభాగం అధిపతి డాక్టర్ వి.మల్లి కార్జున రెడ్డి నేతృత్వంలో అందరికీ వినోదపు ఆటలు, విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరము గిడుగు వెంకటరామమూర్తి తెలుగు భాషకు చేసిన కృషికి ఆయన పుట్టిన రోజును తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 30వ తేదీన ఉత్తేజకరమైన వాలీబాల్ ఆట పోటీలను, మహిళలకు త్రోబాల్ ఆట పోటీలను నిర్వహించనున్నా రు. విజేతలకు డాక్టర్ వి.విజయకుమార్ రెడ్డి బహుమతులు ప్రదా నం చేస్తారు. ఈ కార్యక్రమములో వ్యాయమ విద్యా విభాగ యొక్క అధ్యాపకురాలు శోభారాణి, అధ్యాపకులు రాముకుమార్, రామ భాగ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాల ఆకస్మిక తనిఖీ

**కేవీబి.పురం, మేజర్‌న్యూస్:** కేవీబీపురంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ




పాఠశాలను అకడమిక్ మానిటరింగ్‌లో భాగంగా శుక్రవారం ఏఏఎంఓ కుమార్, తిరుపతి డిస్ట్రిక్ట్ శివశంకర్ కెవిబి.పురం మండల విద్యాశాఖ అధికారి ఆర్.రవికుమార్ ఆదర్శపాఠశాల కెవిబి.పురంను సందర్శించడం జరిగింది. తనిఖీలలో భాగంగా పలు అంశాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల విద్యార్థుల అటెండన్స్ రికార్డ్స్ పరిశీ లించి 6 నుంచి ఇంటర్ వరకు విద్యార్థుల సబ్జెక్ట్స్ వారీగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ తనికీ చేసారు. ఫార్మాట్యు అసెస్మెంట్-1 పుస్తకాలు తనిఖీ చేసి విద్యార్థులకు వచ్చిన మార్కులు అడిగి తెలుసుకొన్నారు. అనంత మధ్యాహ్నం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక రికార్డ్స్, భోజ నాన్ని పరిశీలించారు. గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించి భోజన, వసతి ఏర్పాట్లను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల లో అమలవుతున్న విద్యాశక్తిపథకం అమలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యా యులకు, విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.




## ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని పారిచెర్లవారిపాళ్ళెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదట గిడుగురామ్మూర్తి పంతులు, మేజర్‌ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీకాకుళం జిల్లా పర్వతాల పేటలో పుట్టినవాడు, గ్రాంథిక పదాలుబందీ అయిన తెలుగు భాషకు వ్యవహారికం అనే వెలుగులు పంచినవాడు,సవర భాషకు సొగసును ఇచ్చి గిరిజన జాతికి అక్షర జ్ఞానం నేర్పిన వాడు,




శాసనభాషను చదివి దేవాలయాల చరిత్రను దేశవ్యాప్త చాటినవాడు, తెలుగు" అనే పత్రిక ద్వారా తెలుగు సామాన్య ప్రజలకు వ్యవహారిక భాషలో రచనల ద్వారా తెలుగు భాషా పరిరక్షణకు గొడుగు పట్టిన చిచ్చరపిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలుగు భాష ఉపాధ్యాయులు దేశిరెడ్డి ప్రజేంద్ర రెడ్డి, నాగభూషణమ్మ తెలిపారు. పి.డి కామేశ్వరి మాట్లాడుతూ భారతదేశానికి హాకీ క్రీడలు ఒలంపిక్స్‌లో నాలుగు బంగారు పతకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు, హాకీ మాంత్రి కుడు మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజును క్రీడా దినోత్సవంగా జరుపు కుంటున్నామన్నారు. విద్యార్థులు తెలుగు భాష తీయదనం తెలుగు భాష గొప్పతనం వంటి పాటలకు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. విద్యార్థులకు క్విజ్, తెలుగులోనే మాట్లాడడం ఉపన్యాసపోటీలు, క్రీడల్లో వాలీబాల్ హ్యాండ్ బాల్, పరుగు పందెం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.అనసూయ, ఎస్.చంద్రశేఖర్, జి.మాధ వయ్య, లావణ్య శ్రీనివాసులు, రవీంద్ర, సంధ్యారాణి, మధుసూదన్ రావు విద్యుల్లత, సుగుణ, డి.వెంకట రమణయ్య పాల్గొన్నారు.

# గిడుగు వెంకట రామమూర్తికి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్

**తెలుగు భాష ఔన్నత్యానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారు : జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**పిల్లలు తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడం పట్ల మక్కువ చూపాలి : డిఆర్ఓ నరసింహులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలుగు భాష ఔన్నత్యానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోనే సమావేశ మందిరం నందు పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి పురస్కరించుకొని డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్‌నాయక్, రోజ్ మాండ్‌లతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వాడుక భాషాయోధుడు, వ్యవహారిక భాషోద్యమానికిపితామహుడు గిడుగువెంకట రామమూర్తి పంతులు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. గ్రాంధిక భాష వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి వ్యవహారిక భాషోద్యమానికి గిడుగు రామమూర్తి నాంది పలికారన్నారు. వాడుకు భాషా యోధుడిగా, వ్యవహారిక భాషోద్యమ పితామహుడిగా గిడుగు వెంకట రామమూర్తి చేసిన విశేష కృషి కారణంగానే ఆయన పుట్టినరోజు తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పిల్లలందరూ తెలుగు భాష యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని తెలుగు భాష పై మక్కువ చూపించాలని తెలిపారు. డిఆర్ఓ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా వారు తెలుగు భాషకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈరోజు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పిల్లలందరూ తెలుగులో చదవడం, రాయడం మాట్లాడడం చాలా ముఖ్యమైన విషయాలని, ఇంగ్లీష్ మాధ్యమం రావడం వలన తెలుగులో మాట్లాడడం అనేది చాలా అరుదుగా కనిపిస్తుందని తెలిపారు. తెలుగు భాష దినోత్సవ సందర్భంగా తెలుగు పండితులందరిని ఈరోజు సన్మానించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ తెలుగు భాషకు సేవ చేస్తున్న పండితులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ శత జయంతి ఉత్సవాలు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని అలాగే క్రీడారత్న, పద్మభూషణ్ అవార్డు గ్రహీత మేజర్ ధ్యాన్‌చంద్ 100వ జన్మదినం సందర్భంగా హస్తానిక శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, తిరుపతి సెంట్రల్, తిరుపతి స్పోర్ట్స్ అథారిటీల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, సెట్విన్ సీఈవో మోహన్ కుమార్,తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఎన్ శశిధర్ లు హాజరయ్యి ధ్యాన్ చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ 1928, 1932, 1936 సంవత్సరాలలో వరుసగా మూడు పర్యాయాలు ఒలంపిక్ క్రీడలలో స్వర్ణ పథకాలు సాధించడంలో ధ్యాన్ చంద్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.అందుగ్గాను భారత ప్రభుత్వం అతని ప్రతిభను,సేవలను గుర్తించి ఆయన పుట్టినరోజు ఆగస్టు 29న "జాతీయ క్రీడా దినోత్సవం"గా ప్రకటించడం హర్షనీయం అన్నారు. ఆయన జన్మించి నేటికీ వందేళ్లు పూర్తయిందన్నారు. అనంతరం రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు సెట్విన్ సీఈవో మోహన్ కుమార్ తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ శశిధర్‌లు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి సాయికుమార్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ శివప్రసాద్, ఎన్ఐఎస్ శిక్షకులు గోపి, వినోద్,హిందూజ, సాయి, సుమతి, ఆది, హరి,ప్రేమ్ నాథ్,టైక్వాండో అసోసియేషన్ నుండి గోపి నాయుడు, ఫుట్బాల్ అసోసియేషన్ నుండి రెడ్డప్ప,బాక్సింగ్ అసోసియేషన్ నుండి కైలాష్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్షుద్ర పూజల కలకలం ఆందోళన చెందుతున్న గ్రామస్తులు



**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో జరిగిన క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయా నికి ఎదురుగా ఉన్న రోడ్డులో కొందరు గురువారంరాత్రి క్షుద్ర పూజలు నిర్వహిం చినట్టు గ్రామ వాసులు పలువురు చెప్తున్నారు.నడి వీధి రోడ్డుపై ముగ్గులు వేసి పేడ ముద్దులు వేసి క్షుద్ర పూజలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ప్రస్తుతం గ్రామంలో కలకలం రేగుతున్నాయి. అటువైపు చిన్నపిల్లలను పంపడానికి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై సంబంధించిన అధికారులు స్పందించి ఆరా తీయాల్సి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని భజంత్రి వీధిలో గల 5వ నెంబర్ చౌకదుకాణం లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి చేతుల మీదుగా మహిళలకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. కూటమి ప్రభు త్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని కార్యక్రమాలను చేయడంతో పాటు ఆదాయ మార్గాలపై దృష్టి సారించి అభివృద్ధిని చేపడుతొందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఈ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించేందుకు కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనతా బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, సింగల్ విండో అధ్యక్షులు పెద్దబ్బ, ఆసుపత్రి కమిటీ చైర్మన్ నాగరాజ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కుట్టి, గిరి, కౌన్సిలర్లు కిరణ్, బిఆర్సి కుమార్, సునీత, సుబ్రహ్మణ్యం గౌడు, కాజా, శ్రీధర్, మదన్,భాస్కర్ యాదవ్, సుధాకర్, రమేష్, గంటా ఊరు వెంకటరమణ, నదీమ్,నాయకులు, కార్యకర్తలతో పాటు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, తాసిల్దార్ ఇన్బనాదం, ఎంపీడీవో భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషకు పట్టంకట్టిన మహనీయుడు





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాతృభాష అయిన తెలుగును సరళమైన పద్ధతిలో సామాన్యుడు సైతం అందుకునేలా తెలుగు భాషను సరళీకృతం చేసి ఆ భాషకు ఔన్నత్యానికి పట్టం కట్టిన మహనీయుడు గిడుగు రామ్మూర్తిని పలువురు కొనియాడారు. నగరంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు.

**పద్మావతి మహిళా వర్సిటీలో....** తెలుగు భాష కోసం తన జీవితాన్నే త్యాగం చేస్తున్న మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని తెలుగు అధ్యయన శాఖలోని సహాయ ఆచార్యులు డా.సుభాషిణి అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువశ్రీ, లక్ష్మీ ప్రియ, విద్యార్థులతో కలిసి గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**సుదహ స్కూల్లో...** రాయలచెరువు రోడ్డు లోని సుదహ హైస్కూలులో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి గిడుగు చిత్రపటానికి నివాళులర్పించి తెలుగు భాషకు ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. ఇందులో స్కూల్ విద్యార్థులు తెలుగుజాతి గొప్పతనం గురించి చాటి చెప్పేందుకు పద్యాలు, పాటలు, నృత్యాలు, స్కిట్, ప్రదర్శనలు ఉత్సాహంగా నిర్వహించారు. కరెస్పాండెంట్ డా. నీలిమ తెలుగు భాషా గొప్పతనం గురించి ప్రశంగించారు. ఇందులో ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో...** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో భాషా దినోత్సవం ప్రధానోపాధ్యాయులు సి భారతి, రాధాదేవి, అధ్యక్షతన శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు వ్యాచారచన, వకృత్వ, కవలముఖ చిత్రాలు తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. అలాగే మూడు నిమిషాలు తెలుగులో మాట్లాడడం కవులు వేషధారణలో క్విజ్, పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తెలుగు ఉపాధ్యాయిని భారతి, రాధా, మల్లీశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎస్వి జెసిలో...** శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో శుక్రవారం తెలుగు వ్యవహారిక భాష పితామహులు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు డా.సి.ఎల్.చెన్నారెడ్డి రచించిన 'ఆత్మీయ భావాలు', అంతరాత్మ ప్రభోదం', ముచ్చటపడిన మనసు', శీర్షికనమూడు శత కవితా సంపుటాలను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ మూడు కవితా పుస్తకాలను ఒకేసారి ఆవిష్కరించడం గొప్ప సాహిత్య ఉత్సవంగా అభివర్ణించారు.పి.ప్రియవర్ధన బాబు మాట్లాడుతూ తెలుగులో కవిత్వం అనేది కాలాన్ని దాటే ఒక కళని, ఈ రోజుల్లో, మానవ సంబంధాలు యాంత్రికంగా మారుతున్నప్పుడు, తెలుగు భాషలోని కవితలు మనలో మానవత్వాన్ని తిరిగి రగిలించగలవని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## మాతృభాషను పరిరక్షించుకోవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మాతృభాషను పరిరక్షించుకుని, తెలుగుజాతి గొప్పతనాన్ని భావితరాల పౌరులకు అందజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎస్వీ యూనివర్సిటీ కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి అన్నారు. గెట్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తెలుగు భాష ఎంతో మాధుర్యమని, తెలుగు భాష గొప్పతనాన్ని ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు భాషలో గొప్ప కథలు, నవలలు, పద్యాలు, పాటలు, కవితలు ఉన్నాయని చెప్పారు. తెలుగు భాషను సాహిత్యాన్ని చదువుకోవడం ద్వారా నైతిక విలువలను నేర్చుకున్నట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ తెలుగు భాష పట్ల మక్కువ ఏర్పరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆకాశవాణి కేంద్ర మాజీ సంచాలకులు ఆకుల మల్లేశ్వరరావు, గెట్ కళాశాల అధినేత డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక సంతపేట నందు గల బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమం పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి పాఠశాల డైరెక్టర్ ప్రియా తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా పాఠశాల నందు తెలుగు భాష గొప్పతనాన్ని గూర్చి తెలియజేస్తూ వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏర్పేడు పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు ఆదర్శ ప్రాథమిక పాఠశాల మాతృ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని మన తెలుగు గొప్పదనం గురించి ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి చక్కగా వివరించారు. మనమాతృభాషను పరిరక్షించేందుకు మనం అందరం నడుం బిగించాలి. మనం మనభాసలోనే మాట్లాడాలి విజయకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్యారెక్టర్, శోభాగారు, నిర్మల, అంగణవాడి వర్కర్స్, ఐఈఆర్ డి టీచర్స్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేలం పాటులో లడ్డు దక్కించుకున్న లక్ష్మి



**రేణిగుంట, మేజర్ న్యూస్:** వేలంపాటలో వినాయకుడి లడ్డూని దక్కించుకున్న రేణిగుంట వినాయక నగర్‌కి చెందిన లక్ష్మి. గురువారం రేణిగుంట వినాయక నగర్ లో నిర్వహించిన వేలంపాటల్లో 17,600 కు లడ్డును వేలం పాటు ద్వారా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దక్కించుకోవడం లక్ష్మీ మాట్లాడుతూ రెండో సారి వేలం పాటలో స్వామివారి 32 సంవత్సరాల చరిత్ర కలిగిన లడ్డూను దక్కించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

## వైభవంగా తెలుగు భాషాదినోత్సవం



**యాదమరి, మేజర్‌న్యూస్:** కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు తెలుగు వ్యవహారిక భాష పితమహుడు గిడుగు రామమూర్తి పంతులు163 వ.జయంతి సందర్భంగా తెలుగు భాషదినోత్సవం సంతోషంగా, ఉత్సాహంగా, విద్యార్థులతో ఉపాద్యాయులు కలిసి వైభవంగా జరిపించుకున్నట్లు ఇన్ చార్జి హెచ్.యం.జె.భాస్కర్ రెడ్డి తెలియజేసినారు.ఈ కార్యక్రమం తెలుగు విభాగం ఉపాద్యయులు షణ్మగం, మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పద్య అలపన, వ్యాసరచన, వకృత్వపు పోటిలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసినారు. అలాగే స్పోర్ట్స్ దినోత్సవం కూడ జరుపుకున్నారు. చివరిగా సాంస్కృతిక కార్యక్రమం జరుపుకోవడంజరిగింది. ఈకార్యక్రమంలో ఉపాద్యయులు కనకాచారి, మదన్ మోహన్, దామోరద రెడ్డి, మధుసూధన్, సూల్తాన్, సుధాకర్, అరుణ, నాగ భూషణం, మంజులత, రంగనాథం,సుధాకర్, రమాదేవి, కె.భారతి, అక్తర్, మరియు ఉపాద్యాయులు విద్యార్దులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక వికాసం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** క్రీడలతో మానసిక ఉల్లాసం, వికాసం కలుగుతుందని నారాయణ ఇంగ్లీష్ మీడియం టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ జె ఈశ్వరయ్య తెలిపారు. శ్రీకాళహస్తి నారాయణ ఇంగ్లీష్ మీడియం టెక్నో స్కూల్లో శుక్రవారం క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పలు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటలు ఎంతో కీలకమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆటలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని వివరించారు. ఏజీఎం శ్రీనివాసులు, ఆర్ఐ కిరణ్, ఉపాధ్యాయులు శివ పార్వతి, లత, సురేష్, కేదార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వాతావరణ మార్పులు వర్షాలు కురుస్తుండడంతో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కేవీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగించాలని అన్నారు మంచి నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమస్యల రహిత మండలంగా తెచ్చితిద్దడమే లక్ష్యంగా అధికారులు పరిచయాలున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఢిల్లీ రాని భాను కుమార్ రెడ్డి వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు ఎంపీటీసీలు మంజుల సిద్ధారెడ్డి మునేంద్ర యాదవ్ ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహా చట్టాలు గురించి విద్యార్థునులు అవగాహన కలిగి ఉండాలి

**- శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ మహిళ ఇంటర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జెడ్జ్ బేబీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి బేబీ రాణి విద్యార్థినులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు నిర్మూలన, ఫోక్సో ఆక్ట్ చట్టాలు గురించి అవగాహన కల్పించారు. మహిళలు హక్కులపై, చట్టాలపై, అవగాహన కల్పించారు. వరకట్న వేధింపులు, ఆస్తి హక్కులు, మానవ అక్రమ రవాణా వంటి వివిధ చట్టపరమైన అంశాలపై వివరణాత్మక సమాచారం తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై బాల్య వివాహాలు నిర్మూలనపై అవగాహన పెంచుకోవాలన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి వివిధ రకాలు హక్కులు లభించాయని, ఇదే క్రమంలో మహిళలకు సమాన హక్కులు ఉన్నాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి మహిళలు అవగాహన పెంచుకొని వాటిని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులు నుంచి మొదలుకొని ప్రతి ఒక్క రికి చట్టాలలో ఉన్న హక్కులు వాటిని సద్వినియోగం చేసుకునే అంశంపై ప్రతి ఒక్కరు తెలుసుకున్నప్పుడే న్యాయాన్ని పొందగలుగుతారని సూచించారు.

## ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం



**కుప్పం, మేజర్ న్యూస్:** వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని కుప్పం పట్టణంలోని హాకింగ్స్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిడుగు వారి చిత్రపటానికి పాఠశాల యాజమాన్య సభ్యులు, తెలుగు భాషోపాధ్యాయులు నివాళు లర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల వ్యవస్థాపకులు హఫీజ్ మాట్లాడుతూ కేవలం పండితులకు మాత్రమే అర్థమయ్యే గ్రాంధిక భాషను వ్యవహారిక భాషగా మార్చిన ఘనత గిడుగు రామ్మూర్తిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రఫీక్, వైస్ ప్రిన్సిపాల్ అరుణాసింగ్ చౌహాన్, తెలుగు భాషోపాధ్యాయులు శబరినాథ్, గణేష్, నేత్రావతి, రుక్మిణి తదితరులతోపాటు బోధన బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడాసమాగ్రి పంపిణీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని రాజకుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూసల మోహన్ సాఫ్వేర్ ఇంజనీర్, పుత్తూరుకి చెందిన విజయ శేఖర్ 16 వేల రూపాయలు విలువచేసే క్రీడా సమాగ్రిని క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా పాఠశాల వ్యాయామ సంచాలకులుమాండవ్య, అరుణ పర్యవేక్షణలో నిర్వహించారు. పాఠశాల సిబ్బంది ఉమామహేశ్వర్, తారక్,శీను, రమేష్ వేణు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దుకాణం దగ్ధం



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ వెంకటరమణ ఆటో స్పేర్స్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు చెలరేగిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల మేరకు సాయంత్రం సమయంలో ఒక్కసారిగా దుకాణంలో మంటలు చెలరేగడంతో స్థానికులు గుర్తించి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకునే లోపే మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో దుకాణంలో ఉన్న వస్తు సామాగ్రి మంటల్లో దగ్ధమయ్యాయి. సుమారు ఏడు లక్షలు విలువచేసే వస్తు సామాగ్రి కాలిపోయినట్లు నిర్వాహకులు మునికృష్ణమ్మ తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆమందూరు పంచాయతీ మాజీ సర్పంచ్ మొద్దు మురగయ్య భార్యకి వారి ఇంటి వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ 63,223 రూపాయలు చెక్కు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ చేతులు మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, గుణ యాదవ్, మునిరెడ్డి, రాచటి సుబ్రహ్మణ్యం, క్రిష్ణవేణి, కేకే రమణయ్య, కేసినేని సుబ్రహ్మణ్యం, నవీన్, వై.మనోహర్ నాయుడు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కలిసిన యన్ఆర్ఐ, అమెరికా మంత్రి లంకెళ్ళ బద్రీనాథ్

**- లంకెళ్ళ బద్రీనాథ్ ను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం,తిరుపతి రూరల్ మండలం,తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని చంద్రగిరిలోని టిడిపిమహిళా నాయకురాలు లంకెళ్ళ లలిత కుమారుడు, ఎన్ఆర్ఐ అమెరికా విన్స్ కాన్ స్టేట్ మంత్రి లంకెళ్ళ బద్రీనాథ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.లంకెళ్ళ బద్రీనాథ్ ను ఎమ్మెల్యే పులివర్తి నాని శాలువాతోసత్కరించారు. అనంతరం పలు విషయాల పై ఇరువురు చర్చించుకున్నారు.చంద్రగిరి లో పుట్టి ,ఇక్కడ చదివి ,అమెరికా రాష్ట్ర దేశంలో విన్ స్కాన్ రాష్ట్రంలో గెలిసి నాలుగు శాఖలకు మంత్రి కావటం తమకెంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పనులను బద్రీనాథ్ కు తెలిపారు.జన్మభూమి అభివృద్ధికి చంద్రగిరిని ఇంతటి అభివృద్ధి పథంలో నడిపించే మీకు తామంతా అండగా ఉంటామని బద్రీనాథ్ ఎమ్మెల్యే నానితో అన్నారు.

## కొప్పల రమేష్ కు శ్రద్ధాంజలి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బోనుపల్లిలో కొప్పల రమే ష్ మరణించారు. దహన క్రియలు కు తొట్టంబేడు మండల అధ్యక్షులు రావెళ్ల మునిరజానాయుడు పాల్గొన్నారు. వారి కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు శ్రీకాళహస్తి పట్టణంలో బాధితులు ఇండ్లు వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధిని శాసనసభ్యులు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ పట్టణంలో కొంత మందికి ఆరోగ్యం క్షీణించిందని వారికి సహాయం చేయవలసినదిగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి వారి విన్నపాన్ని గుర్తించి ముఖ్యమంత్రి సహాయ నిధిని విడుదల చేయడం ఆ సహాయ నిధిని వారి ఇండ్ల వద్దకే వెళ్లి అందించి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సంవత్సరం కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 147 మంది బాధితులకు 1,78,76,702 అందించామని , మహిళలకు ఎన్నో మంచి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేస్తున్నాడని ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్, గాదిపాకల గోపీనాథ్ ,షాకీర్ అలీ, గుర్రపు శెట్టి, మునికృష్ణ ,ఖాదర్బాషా, కరీం, అస్మత్, వెంకటేష్ చౌదరి, సిఎస్ మస్తాన్ ,రేణుకమ్మ, మల్లీశ్వరమ్మ, షఫీ, అమరావతి, అమ్మ, హేమంత్ నింద్ర సుధాకర్ ,గుత్తా విజయ్ కుమార్, రాకేష్, బాలాజీ , లెనిన్ బాబు, సతీష్, లోకేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గిడుగు జయంతి వేడుకలు



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణంలోని సుందరరాజపురంలో విజయం పాఠశాలలో గిడుగు వేంకట రామమూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయం విద్యా సంస్థలు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ శైలజా తేజో మూర్తి అధ్యక్షత వహించారు. జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో శైలజా తేజో మూర్తి మాట్లాడుతూ గిడుగు వారిని స్ఫూర్తిగా తీసుకొని, ఆ మహనీయులు చేసిన సేవను ఆదర్శంగా తీసువాలని, తెలుగు భాష పట్ల మక్కువను పెంచుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల అష్టావధానం ప్రక్రియ విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆకట్టుకొన్నది. తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తెలుగు సాహిత్యంలోని పద్యం, గద్యం, నాటిక, సంభాషణ, జాతీయాలు, సామెతలు, వచన కవితలకు సంబంధించిన అంశాలు గురించి తెలియజేశారు. చివరగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ శ్రీదేవి విద్యార్థిని విద్యార్థులకు ఆశీస్సులతోపాటుగా శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డుకు ఉదయశ్రీ ఎంపిక



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జాతీయ అవార్డు పథకానికి స్థానిక రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థిని వి ఉదయశ్రీ పై అవార్డుకు జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో ఎంపికైనట్లు కళాశాల కరస్పాడెంట్ డికె బద్రినారాయణ తెలిపారు. భారత ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులానికి చెందిన విద్యార్థిని ప్రతిభ చూపిన బాలికల ప్రోత్సాహార్థం అందించే డాక్టర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు పథకానికి వి ఉదయశ్రీ ఇంటర్‌లో ఎంఈసీ గ్రూపు నందు 1000 మార్కులకు గాను 978 మార్కులతో పై అవార్డుకు జాతీయ స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించారన్నారు. ఈ విద్యార్థినికి సెప్టెంబర్ 2న దేశ రాజధాని డిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిభ అవార్డుతో పాటు 60వేల రూపాయల నగదు అధికారుల చేత అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ బద్రినారాయణ, ప్రిన్సిపాల్ ఎం రమేష్‌బాబు , అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

# ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికులు గిడుగు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికులు కవి గిడుగు వెంకట రామమూర్తి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు తెలుగు పండిట్ పసల రమణయ్య అన్నారు.గురువారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ప్రధాన ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గిడుగు రామమూర్తి చిత్ర పటానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం అంతా కలిసి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలుగు పండిట్ రమణయ్య మాట్లాడుతూ తెలుగు తీయదనాన్ని సామాన్యులకు చేరువ చేయుటలో గిడుగు వెంకట రామమూర్తి కృషి చేశారన్నారు.పైగా వాడుకు భాష ఉద్యమానికి ఆధ్యులు బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు అన్నారు.ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తెలుగులో అనేక రచనలు చేశారన్నారు.ప్రధానంగా నన్నయ,తిక్కన, ఎర్ర ప్రగడ,తెనాలి రామకృష్ణ,గిడుగు వెంకట రామమూర్తి తదితర కవులు తెలుగులో అనేక రచనలు చేసి జాతి గౌరవాన్ని,తెలుగు భాష స్థాయిని పెంచిన ఘనత వారిది అన్నారు.దేశభాషలందు తెలుగు లెస్స అంటూ తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలు అంటూ ఆయన గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం ఆంగ్ల బాష పట్ల మోజు పెరగడంతో తెలుగు భాష ఉనికి తగ్గడం పట్ల పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ఇంట్లో కూడా తెలుగు భాషను మాట్లాడుకునే పరిస్థితి లేకుండా పోతున్నట్టు చెప్పారు.ఈ విధానం మారి తెలుగు భాష ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.

# కుప్పం నారాయణ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పై బాటలో ఉన్న నారాయణ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల డీజీఎం కొండలరావు జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం పని కుమార్, ఆర్ ప్రసాద్, కోఆర్డినేటర్ మునిరెడ్డి లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాష ప్రాముఖ్యతను గిడుగు వెంకట రామమూర్తి పంతులు యొక్క కృషిని విద్యార్థులకు వివరిస్తు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఏజీఎం బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఏవో నరేష్, ఏడి ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలోని సిఎన్ఆర్ విద్యాసంస్థలో మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎన్ఆర్ వ్యవస్థాపకులు లోకేష్ మాట్లాడుతూ తల్లి లాంటి మాతృభాషను మరువకూడదన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. విద్యార్థులందరూ విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల మంచి అవగాహనను కలిగి ఉండాలన్నారుజ. వివిధ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, బహు మతులను అందజేసి క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధ, వ్యాయామ ఉపాధ్యాయులు వినోద్ , అధ్యాపకులు మీనా కుమారి , హేమంత్ కుమార్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గౌరవవేతనం పెంచాలి

**- రూ. 4600 కోట్ల తో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు...**

**- 2024-25 సంవత్సర రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలి...**

**- రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్..**



**తిరుపతిక్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్‌ల గౌరవ వేతనం పెంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవివి రాజేంద్రప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య అధ్యక్షతన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం పంపిన నిధులు గత ప్రభుత్వం ఒక రూపాయి కూడా సర్పంచుల ఖాతాలో జమ చేసిన పాపాన పోలేదన్నారు. గ్రామాల్లో సర్పంచ్ ల పాలనను పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో విడత నిధులు 1000 కోట్ల రూపాయలు సర్పంచ్ల ఖాతాలో జమ చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ తరపున కృతజ్ఞతలు చెప్పారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడతగా కేంద్రం పంపిన 991 కోట్ల రూపాయల నిధులను గత ప్రభుత్వం మాదిరిగా దారి మళ్లించకుండా సర్పంచుల ఖాతాలో జమచేసి మా పోరాటాన్ని ఉద్యమాన్ని మాకు ఇచ్చిన మాటను గౌరవించిందని పేర్కొన్నారు. 2025వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో విడత నిధులు 121 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేసి సర్పంచుల ఖాతాలో జమ చేయాలని కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 4600 కోట్ల రూపాయలతో గ్రామాలలో రోడ్లు డ్రైనేజీ కాలువలను మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని స్థానిక సంస్థల ప్రజాప్రతిని పదవి కాలం పూర్తయిన కూడా ఇంతవరకు ఎన్నికలు జరపలేదని, ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయి గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులను దారి మళ్లించి వాళ్ళ స్వలోభాల కోసం వాడుకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవాధ్యక్షులు నరేంద్ర, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి కుప్పాలా మురళి, చిత్తూరు ఉమ్మడి జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, అనిల్ పాల్గొన్నారు.

# క్రీడా ప్రతిభ లో హ్యాట్రిక్ సాధించిన వడమాల పేట బాలుర పాఠశాల




**రేణిగుంట, మేజర్‌న్యూస్:** జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 'స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్' అవార్డులలో వరుసగా మూడవసారి వడమాల పేట పి ఎం శ్రీ జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతి జిల్లా నుండి ఆ విద్యా సంవత్సరంలో పాఠశాలల క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఐదు పాఠశాలలకు 'స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ ' అవార్డులను ప్రధానం చేస్తారు. 2024- 25 విద్యా సంవత్సరానికి పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వడమాలపేట 57 మంది రాష్ట్రస్థాయిలో ఒక విద్యార్థి జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరచడం ద్వారా 222 పాయింట్లు సాధించి మూడవ స్థానాన్ని దక్కించుకుంది. వరుసగా మూడు విద్యాసంవత్సరాలలో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు ( క్రీడా ప్రతిభ అవార్డు ) జాతీయ క్రీడా దినోత్సవం 2025, ఆగస్టు 29న అందుకోవడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయురా లు కరుణానవనీతం తెలిపారు. అందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు చంద్ర శేఖర్ రాజు ను అభినందించారు. సహకరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మంచి క్రీడా ఫలితాలను సాధించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

# భాషలలో కెల్లా తెలుగు భాష తీయనైనది



**పుత్తూరు, మేజర్ న్యూస్:** భాషలలో కెల్లా తెలుగు భాష తీయనైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా శంకర్ తెలిపారు. నగరి మండలం నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్ మాట్లాడుతూ అన్ని భాషలలోకెల్లా తీయనైనది మధురమైనది సరళమైన భాష ప్రకృతి వర్ణనకు తేలికైన భాష తెలుగు భాషని అందుకే శ్రీకృష్ణదేవరాయులు దేశభాషలందు తెలుగు లెస్స అని చెప్పారని అన్నారు. విద్యార్థులు గిడుగు రామమూర్తి తెనాలి రామకృష్ణ కవి ధూర్జటి అన్నమయ్య వంటి కవుల వేషధారణ చేసి అలరించారు. తెలుగు భాష గొప్పదనం పై వక్తృత్వ వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తెలుగు భాషా పండితురాలు అనిత ఉపాధ్యాయులు నాదముని కె బాబు రామరాజు శైలజ సుమతి ఎల్ బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాచీన క్రీడలపై పట్టు సాధించాలి : విసి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక క్రీడలతో పాటు ప్రాచీన క్రీడలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వాటిలో పట్టు సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని విసి రాణి సదాశివమూర్తి స్పష్టం చేశారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉపకులపతి ఆచార్య రాణి సదాశివ మృతి, క్రీడా భారతి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొని విద్యతోపాటు విద్యార్థులకు మానసిక శారీరక ఆరోగ్యానికి క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు. అలాగే వేద విశ్వవిద్యాలయానికి క్రీడా శిక్షణ నిమిత్తం సెలవు రోజులలో శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. దీని ద్వారా విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు మేధస్సు శక్తి బాగా మెరుగుపడుతుందని, తద్వారా వారు ఉన్నత చదువులో చురుకుగా వ్యవహరిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, చెస్, క్యారమ్స్ తదితర క్రీడలను నిర్వహించారు. ఇందులో డా.కె హెచ్ రాజేష్ కుమార్, బ్రహ్మశ్రీ గోలి సుబ్రహ్మణ్యం శర్మ, ఉమేష్, షడంగీ అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రీడా ప్రతిభా అవార్డులో మంగళం ట్రెండ్స్ ప్రథమం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శుక్రవారం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకుని.. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తిరుపతి అర్బన్,మంగళం ట్రెండ్స్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కేశవులు నాయుడు, ఇంచార్జి హెచ్‌ఎం మురళి,రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా ప్రతిభ అవార్డులలో మంగళం ట్రెండ్స్ ఉన్నత పాఠశాల 258 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచిందని స్కూల్ గేమ్స్ సెక్రటరీ బాబు తెలియజేశారు.క్రీడా ప్రతిభా అవార్డులను ఎస్ఎస్ఏ తిరుపతి ఏపీసి గౌరీ శంకర్ రావు, సీఎంఓ సురేష్, డిఎస్డిఓ శశిధర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.జిల్లాలో ఎంపికైన ఐదు పాఠశాలలకు ప్రతిభా పురస్కారంతో పాటు,సర్టిఫికెట్లను అందజేశారు.అవార్డులను సాధించడానికి కష్టపడిన పి.డిలు రామకృష్ణ,సాంబశివరావు,సురేష్, రూప లత లకు అభినందనలు తెలియజేశారు.గత ఏడాది స్కూల్ గేమ్స్ లో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అనేక రకాల క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, చంద్రశేఖర్,రమణయ్య,సుభాష్ చంద్ర దాస్,సుబ్రహ్మణ్యం,వరలక్ష్మి,జీవరత్న, హిమబిందు,శారద,శైలజ రాణి, మాధవి,వాసవి పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాహుల్ గాంధీ పిలుపు మేరకు "ఓటు దొంగ దిగిపో" అనే కార్యక్రమం గూడూరు పట్టణంలో పంటా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం ఉదయం పట్టణ పరిధిలో పాత బస్టాండ్ వద్ద ఆందోళన చేశారు. ఎలక్షన్ కమిషన్ ఒకరాజ్యంగ వ్యవస్థ అటువంటి వ్యవస్థ బీజేపీ తన అధికారం బలంతో సామ, వేద, దండోపాయలను



ఉపయో గంచి చేతిలో కీలుబొమ్మగా మర్చివేసిందన్నారు. 2024 సారవతిరక ఎన్నికలు బిజెపి కూటమికి అధికారం వచ్చే విధంగా ఈవీఎంలతో ఓట్లు కొల్లగొట్టినట్లు విమర్శించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఆదార్‌ను అనుసంధానం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కర్నాటక రాష్ట్రంలోని మహదేవపూర్ నియోజకవర్ నియోజకవర్గంలో లక్ష ఓట్లు దొంగతనం జరిగిందని ఆరోపించారు. దానికి ఎలక్షన్ కమిషన్ ఇప్పటివరకు సమాధానం చెప్పలేద్నారు. మహారాష్ట్ర ఎన్నికలల్లో జరిగిన అవకతవకలపై సమాధానం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పూల చంద్ర శేఖర్, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, గూడూరు నియోజకవర్గం చైర్మన్ బిసి విభాగం నాయకులు గుంటమడుగు సుబ్బురామరాజు, మాజీ రాష్ట్ర బిసి విభాగం నాయకులు చిరంజీవి, మైనారిటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిముల్లా, రాష్ట్ర బిసి నాయకులు రావూరి బ్రహ్మయ్య, చిల్లకూరు వేమయ్య, మస్తాన్ బాబు, సుద పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల రిలే దీక్షలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డిపోలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా



ఎన్ఎంయు(నేషనల్ మజ్దూర్ యూనిన్) ఆద్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం జోనల్ చీఫ్ అడ్వైసర్ అహ్మద్ ఆద్వర్యంలో గూడూరు డిపో నందు మొదటి రోజు రిలే ఫాస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో డిపో ప్రెసిడెంట్ ప్రవీణ్ డిపో చైర్మన్ భాష డిపో సెక్రటరీ శ్రీనివాసులు డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ డిపో ట్రెస్సరర్ గౌస్, సంధాని, పోలయ్య, కమలాకర్, బాబురావు, రమేష్, సుధాకర్ శేఖర్, శివ, తదితరులు పాల్గొన్నారు. అక్రమంగా సస్పెండ్ చేసిన కండక్టర్ శ్రావణ్ కుమార్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

## టిఎంఆర్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగు భాష ఉన్నతికి అవిరళ కృషి చేయడంతో పాటు, తెలుగు జాతి గొప్పదనాన్ని ఖండాంతరాలకు చాటి చెప్పిన బహుభాషా కోవిదుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలం, కొత్తగుంటలోని టిఎంఆర్‌లో తెలుగు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాం



డెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి, డైరెక్టర్ విజయలక్ష్మిలు గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పాలమీగడ కన్నా, చెరుకురసం కన్నా మధురమైనది మన తెలుగుభాషని దేశభాషలందు తెలుగులెస్సని శ్రీకృష్ణ దేవరాయలు ప్రవచిస్తే, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా నికోలోడి కాంటీ పేర్కొన్నారని విద్యార్థులకు వివరించారు. కృష్ణదేవరాయలు, పోతన,నన్నయ,తిక్కన,మా తెలుగు తల్లి విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు అలరించాయి. విద్యార్థులు వివిధ తెలుగు పద్యాలు చార్టుల ద్వారా ప్రదర్శించి,రాగ యుక్తంగా పాడి తెలుగు భాషపై తమ అభిమానాన్ని చాటారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రహంతుల్లా, మేనేజర్ ఆశా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యానికి వైతాళికుడు గిడుగు

### కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఆధునిక తెలుగు భాషా నిర్మాతల్లో గిడుగు వెంకట రామమూర్తి



తెలుగు సాహిత్యానికి వైతాళికుడని కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, వరదయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగుఉపాధ్యాయులు పల్లిపట్టు నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం సరస్వతి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు. పల్లెపట్టు నాగరాజు మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి వైతాళికులుగా చెప్పుకోదగ్గ వారిలో వీరేశలింగం, గురుజాడతో పాటు గిడుగు కూడా ఒకరన్నారు. పైగా తెలుగు భాష మహోన్నతికి గిడుగు వెంకటరామ్మూర్తి తన జీవితకాలంలో మహా ఉద్యమాలు ఎన్నో చేపట్టినట్టు ఆయన గుర్తు చేశారు.గిడుగు రామ్మూర్తి1880లో పర్లాకిమిడి సంస్థానంలో ఉపాధ్యాయుడిగా వృత్తి జీవితం మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని క్రీడా దినోత్సవాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివారెడ్డి,రమేష్,నాగమల్లి, శ్రీధర్ పాల్గొన్నారు.

## తెలుగు భాషను బతికించుకుందాం..తెలుగులోనే మాట్లాడుకుందాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో తెలుగు బాషా దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ డా.బి.సి. నాగరాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు చేత పొగడబడిన మన తెలుగు భాష దినోత్సవంను ప్రతి యేటా ఆగస్టు 29న జరుపుకొంటామని, ఈ రోజు తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి అయన తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను గౌరవించటానికి.. ఆయన జయంతి నాడు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు.తెలుగు భాషకు సరికొత్త వెలుగులు నింపిన మహనీయుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులని తెలిపారు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి అంజలిఘటించారు. తెలుగును "ది ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని పిలుస్తా మని ఎందుకంటే 16వ శతాబ్దపు ఇటాలియన్ యాత్రికుడు నికోల్ డి కాంటి, ఇటాలియన్ భాషవలె తెలుగు భాష కూడా అచ్చులతో ముగుస్తుందని కనుగొన్నారన్నారు. ఇంటర్నేషనల్ అల్ఫాబెట్ అసోసియేషన్ 2012లో భాష యొక్క లిపిని ప్రపంచంలోనే 2వ ఉత్తమమైనదిగా ఎంచుకుంది. గుర్తు చేసారు.విద్యార్థులు తెలుగు బాషాపై ఆసక్తి పెంచుకోవాలని, తెలుగులోనే వీలైంతవకు మాట్లాడాలని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం చదివే పిల్లల్లో చాలా మంది తెలుగు కంటే ఇంగ్లీష్ బాగా మాట్లాడగలుగుతున్నారని,



తెలుగు చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వారికి కష్టంగా ఉంటోందిని. ఇది ప్రమాదకరమైన అంశం అని తెలిపారు దీని వల్ల తరాలు మారుతూ ఉంటే... తెలుగు భాష ప్రాధాన్యం తగ్గిపోయే ప్రమాదం ఉంటుందిని ఎంతైనా మాతృభాష తల్లి లాంటిదిని, దాన్ని దూరం చేసుకోకూడదని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎస్..సుధాకర బాబు, వైస్ -ప్రిన్సిపాల్ డా ఎస్.భాస్కరన్, ఆర్‌డి డైరెక్టర్ డా.జి.ఎన్.కోదండరామయ్య, హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. మాధవన్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ గంగాధరం, విభాగాధిపతులు, అధ్యాపకులు, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు జయంతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రవైట్ విద్యాసంస్థల్లో గిడుగు రామ్మూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం గూడూరు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సనత్‌కుమార్ పాల్గొని గిడుగు రామ్మూర్తి తెలుగు బాషకు చేసిన సేవలను కొనియాడారు. తెలుగు బాషను విశిష్టతను వివరించారు. విద్యార్థులకు తెలుగులో వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అదే విదంగా పట్టణంలోని ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో కూడ రామ్మూర్తి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

**లిటిల్ ఏంజల్స్‌లో...** లిటిల్ ఏంజల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి, పాఠశాల పధానాచార్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

**శ్రీచైతన్య పాఠశాలలో...** గూడూరు పట్టణంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాల నందు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



హాజరైన శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం ఎన్ శ్రీకాంత్ తెలుగు భాషపై ప్రతి ఒక్క విద్యార్థికి పట్టు ఉండాలన్నారు. విద్యార్థులు తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె శ్రీనివాసులు, పాఠశాల డీన్లు శ్రీహరిబాబు, హరి బ్రహ్మ యాదవ్, గాంధీ, అకడమిక్ కోఆర్డినేటర్ భాషా, రీజినల్ ఇంచార్జ్ వినయ్ కుమార్, ప్రీమరీ ఇంచార్జ్ చందన, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ కిరణ్మయి మరియు తదితరులు పాల్గొన్నారు.

**జివిఎస్ పాఠశాలలో...** రెండవ పట్టణ పరిధిలోని జివి శంకరయ్య మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కూడ తెలుగు బాష దినోత్సవం సందర్భంగా గిడుగు రమ్మూర్తి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

### చెవిరెడ్డికి త్వరగా బెయిల్ మంజూరు కావాలని

## నడవలూరు నుంచి అరుణాచలంకు బస్సు యాత్ర

గ్రామస్తులను దగ్గరుండి తీసుకువెళ్లిన సర్పంచ్ గణపతి రెడ్డి
అరుణాచలంలో చెవిరెడ్డి ఫొటో పట్టుకుని గిరిప్రదక్షిణ చేసిన గ్రామస్తులు
ఈశాన్య లింగం వద్ద 108 కొబ్బరికాయలుకొట్టి మొక్కుకున్న గ్రామస్తులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం కుట్రలో భాగంగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ కేసులో అరెస్టు చేసి 74రోజులుగా జైలులో నిర్బంధించారు.. అందరికీ మంచి చేసే నాయకుడు చెవిరెడ్డిని అక్రమంగా జైలులో నిర్బంధించడాన్ని తప్పు బడుతూ ఆయనకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని, వెన్నునొప్పితో బాధ పడుతున్న ఆయనకు ఆరోగ్యం బాగుండేలా చూడాలని నడవలూరు గ్రామప్రజలు అరుణాచలేశ్వరున్ని మొక్కుకున్నారు. చెవిరెడ్డి ఫొటోను చేతబట్టుకుని గిరి ప్రదక్షిణ చేసి 108 కొబ్బరి కాయలుకొట్టారు. రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామానికి చెందిన ప్రజలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అమితంగా అభిమానిస్తారు. కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తరువాత అక్రమ మద్యం కేసులో చెవిరెడ్డిని అరెస్టు చేసి జైలుకు తరలించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 74 రోజులుగా చెవిరెడ్డి జైలులో నిర్బందంకు గురవడంతో ఆయనను కాపాడాలని నడవలూరు ప్రజలు అరుణాచలం క్షేత్రంకు బస్సుయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. గ్రామస్తులు కోరిక మేరకు సర్పంచ్ గణపతి రెడ్డి మూడు బస్సులను సిద్ధం చేయగా వంద మంది యాత్రలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 4గంటలకు నడవలూరు నుంచి తిరువణ్ణామలైకి



బస్సులో చేరుకుని ముందుగా అరుణాచలేశ్వరున్ని దర్శించారు. అనంతరం చెవిరెడ్డి ఫొటోను చేత బట్టుకుని గిరి ప్రదక్షిణ చేశారు. గిరిప్రదక్షిణలో 14 కి.మీ నడవలేని మహిళలు, వృద్ధులు ఆటోలో ప్రదక్షిణ చేయగా నుండి గలిగిన వారు పాదయాత్రగా ప్రదక్షిణ పూర్తి చేసుకున్నారు.

**108 కొబ్బరికాయలతో మొక్కుచెల్లింపు....** అక్రమ నిర్బంధంలో ఉన్న చెవిరెడ్డి త్వరగా బయటకు రావడంతో పాటు ఆయన ఆరోగ్యం బాగుండాలని ప్రార్థిస్తూ నడవలూరు గ్రామస్తులు అరుణాచలం క్షేత్రలోని ఈశాన్య లింగం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. అరుణాచలేశ్వరా మా అభిమాన నాయకుడు చెవిరెడ్డిని కాపాడు స్వామీ అంటూ పెద్ద ఎత్తున నినదించారు.